## క్లుప్తంగా

### 'ఫోన్‌ఇన్' సమస్యలు పరిష్కరిస్తాం

● ఎన్పీడీసీఎల్ ఎస్ఈ వేణుమాధవ్



ఫోన్‌ఇన్‌లో మాట్లాడుతున్న వేణుమాధవ్

**జనగామ:** విద్యుత్ శాఖ ఆధ్వర్యంలో చేపట్టిన ఫోన్‌ఇన్ ప్రోగ్రాంలో తమ దృష్టికి వచ్చిన సమస్యలను పరిష్కరిస్తామని ఎన్పీడీసీఎల్ ఎస్ఈ వేణుమాధవ్ అన్నారు. మంగళవారం విద్యుత్ శాఖ ఆపరేషన్ డీఈలు లక్ష్మీనారాయణరెడ్డి, రాంబాబు, టెక్నికల్ డీఈ గణేష్, ఎస్ఏఓ జయరాజు తదితరులతో కలిసి ఎస్ఈ ఆధ్వర్యంలో ఫోన్‌ఇన్ ప్రోగ్రాం నిర్వహించారు. నూతన కనెక్షన్లు సకాలంలో ఇవ్వడంపై వినియోగదారులు సంతోషం వ్యక్తం చేశారన్నారు. జనగామ మండలం పెంబర్తి నుంచి లైన్ షిఫ్టింగ్‌తో పాటు పట్టణంలోని గిర్నిగడ్డ నుంచి సర్వీస్ వైర్ హ్యాంగ్ అవుతుందని వచ్చిన ఫిర్యాదులు పరిగణలోకి తీసుకోవడం జరుగుతుందన్నారు.

### నాణ్యమైన విద్యుత్ అందించడమే లక్ష్యం

**బచ్చన్నపేట:** గృహ అవసరాలకు, వ్యవసాయ బావులకు, పరిశ్రమలకు నాణ్యమైన విద్యుత్‌ను అందించడమే తమ లక్ష్యమని ట్రాన్స్‌కో ఎస్ఈ టి.వేణుమాధవ్ అన్నారు. మంగళవారం మండలంలోని లక్ష్మాపూర్‌లోని 133/11 కేవీ సబ్‌స్టేషన్‌లో ఏర్పాటు చేసిన అదనపు 8 ఎంవీఏ పీటీఆర్‌ను ఆయన ప్రారంభించారు. డీఈ గణేష్, లక్ష్మీనారాయణరెడ్డి, ఏడీఈ వేణుగోపాల్, ఎంఆర్‌టీ డీఈ విజయ్‌కుమార్, ఏఈ రాజ్‌కుమార్, కుమార్, లైన్ ఇన్‌స్పెక్టర్ సురేష్ పాల్గొన్నారు.

### ధరిత్రిని కాపాడుకోవాలి

**జనగామ:** ఈ ధరిత్రిని కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతీ ఒక్కరిపై ఉందని సాధిక్ ఫౌండేషన్ చైర్మన్ సాధిక్ అలీ అన్నారు. మంగళవారం పట్టణంలో మహిళా డిగ్రీ రెసిడెన్సియల్ కళాశాలలో వైస్ ప్రిన్సిపాల్ సుష్మ అధ్యక్షతన నిర్వహించిన ధరిత్రీ దినోత్సవ సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. ఫౌండేషన్ సిబ్బంది, అధ్యాపకులు, పాలనాధికారి ఏకాబరం, విద్యార్థులు పాల్గొన్నారు.

### సన్మానాల కన్నా సాయం మిన్న



మాట్లాడుతున్న కృష్ణ

**తరిగొప్పుల:** సురభి కళాకారులను ఆర్థికంగా ఆదుకునేందుకు 'సన్మానాల కన్నా సాయం మిన్న' అనే నినాదంతో జిల్లా కవులు, కళాకారుల ఐక్యవేదిక ముందుకు సాగుతుందని ఐక్యవేదిక అధ్యక్షుడు జి.కృష్ణ అన్నారు. మంగళవారం నెల్లుట్ల ఫౌండేషన్ నెల్లుట్ల రవీందర్‌రావు నిర్వహణలో బాణాపురంలో నిర్వహిస్తున్న సురభి పద్యనాటక ప్రదర్శిస్తున్న కళాకారులు కొండల్‌రావుకు ఐక్యవేదిక ఆధ్వర్యంలో రూ.33 వేలను అందించారు. ఈ సందర్భంగా కృష్ణ మాట్లాడుతూ కళలు, కళారూపాలు కనుమరుగు కాకుండా చూడాల్సిన బాధ్యత ప్రభుత్వం, ప్రజలపై ఉందన్నారు. సురభి కళాకారుల పరిస్థితి గమనించి ఐక్యవేదిక సోషల్ మీడియాలో పిలుపునిచ్చిన కేవలం 8 గంటల వ్యవధిలో 44 మంది దాతలు స్పందించారని తెలిపారు. కార్యక్రమంలో కన్న పరుశరాములు, పెండెం సత్యనారాయణ, ఐక్యవేదిక బాధ్యులు పెట్లోజు సోమేశ్వరచారి, అయిలా సామనర్సింహాచారి, లగిశెట్టి ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

# ఇంటర్ ఫలితాల్లో విద్యార్థుల ప్రతిభ



స్పందన (ఎంపీసీ 992)



రుచిత (బైపీసీ 990)



స్వాతి (ఎంపీసీ 468)

**కొడకండ్ల:** ఇంటర్మీడియట్ పరీక్ష ఫలితాల్లో మండల కేంద్రంలోని టీజీఆర్ఎస్ జేసీ గురుకులం విద్యార్థులు ప్రతిభ కనబరిచి ఉత్తమ ఫలితాలతో ఆదర్శంగా నిలిచారు. ద్వితియ సంవత్సరంలో 70 మందికి 70 మంది, ప్రథమ సంవత్సరంలో 80 మందికి 70 మంది ఉత్తీర్ణులయ్యారు. ద్వితియ సంవత్సరం ఎంపీసీలో జె.పల్లవి 993 మార్కులు, సీహెచ్.స్పందన 992 మార్కులు సాధించారు. బైపీసీలో వి.రుచిత 990, నర్మెట్ట అశ్విత 989, ఎస్.మహాలక్ష్మీ 989 మార్కులు సాధించారు. ప్రథమ సంవత్సరం ఎంపీసీలో పి.స్వాతి468, కె.యామిని, జె.అక్షర,డి.అన్నవి, బి.చాణక్య, ఎ.సోనాలిక, సీహెచ్.కావ్య, పి.అక్షయలు 467 మార్కులు సాధించారు. బైపీసీలో బి.పావని 438, ఎ.స్పందన, ఎస్.అలేఖ్యలు, ఎం.సింధూ, బి.శివాని, పి.లికిత 437 మార్కులు సాధించారు. కళాశాల విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించి ఆదర్శంగా నిలుపడం పట్ల ప్రిన్సిపాల్ తమ్మి దిలీప్‌కుమార్ అభినందించారు. అలాగే మోడల్ స్కూల్ కళాశాలలో ప్రథమ సంవత్సరంలో 83 మందికి 66 మంది, ద్వితీయ సంవత్సరంలో 73కు 57 మంది ఉత్తీర్ణులయ్యారు. ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ప్రథమ సంవత్సరంలో 90 మందికి గాను 51 మంది, ద్వితీయ సంవత్సరంలో 69 మందికి 47 మంది ఉత్తీర్ణులయ్యారు. అలాగే గిర్నితండాలోని జ్యోతిబాపూలే గురుకులంలో ప్రథమ సంవత్సరంలో 67కు 57 మంది, ద్వితీయ సంవత్సరంలో 60కి 51 మంది ఉత్తీర్ణులైనారు. ప్రథమ సంవత్సరంలో ఎంపీసీలో వర్షిత 464, దేవేంద్ర, మమతలు 463 మార్కులు, సీఈసీలో అక్షయ 455, ద్వితియ సంవత్సరం ఎంపీసీలో గాయత్రి 968, రుచిత 951, బైపీసీలో దివ్య 947, సీఈసీలో శృతి 954 మార్కులు సాధించినట్లు ప్రిన్సిపాల్ స్నేహలత తెలిపారు.

**ప్రభుత్వ కళాశాలల విద్యార్థుల హవా**



వి.శ్రావణి (ఎంపీసీ 981)



రవళి (బైపీసీ 973)



శ్వేత (ఎంపీసీ 451)

**స్టేషన్‌ఘన్‌పూర్:** ఇంటర్మీడియట్ ఫలితాల్లో ఘన్‌పూర్‌లోని మైనార్టీ రెసిడెన్షియల్ బాలికల జూనియర్ కళాశాల, మోడల్ స్కూల్, ప్రభుత్వ సాంఘీక సంక్షేమ గురుకుల పాఠశాల, ప్రభుత్వ జూనియర్ కళాశాల, కస్తూర్బా విద్యాలయానికి చెందిన విద్యార్థులు ఉత్తమ ఫలితాలతో సత్తా చాటారు. కార్పొరేట్ కళాశాలలకు ధీటుగా ఉత్తమ ఫలితాలు సాధించి అందరి మన్ననలు పొందుతున్నారు.

**మైనార్టీ రెసిడెన్షియల్ జూనియర్ కళాశాలలో..**

ఘన్‌పూర్ శివారులోని నమిలిగొండలోని ప్రభుత్వ మైనార్టీ రెసిడెన్షియల్ బాలికల జూనియర్ కళాశాలకు చెందిన విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించారు. ద్వితీయ సంవత్సరంలో 98 శాతం, ప్రథమ సంవత్సరంలో 76 శాతం ఉత్తీర్ణత సాధించినట్లు ప్రిన్సిపాల్ మాధవీలత తెలిపారు. ద్వితీయ సంవత్సరంలో ఎంపీసీ విభాగంలో వి.శ్రావణి 981, హమీషా 951, మహేశ్వరి 908 మార్కులు సాధించారన్నారు. బైపీసీలో ఎల్.అఖిల 965, నస్రీన్ 962, హాసిని 952 మార్కులు, ప్రథమ సంవత్సరంలో ఎంపీసీలో ఫౌజియా 438, అనూ 437, సఫియా బేగం 424, బైపీసీలో నవ్య 431, కల్యాణి 424, ఫాతిమాసన 423 మార్కులు సాధించినట్లు తెలిపారు. స్థానిక తెలంగాణ మోడల్ స్కూల్ ఇంటర్ ద్వితీయ సంవత్సరంలో 70.1 శాతం, ప్రథమ సంవత్సరంలో 50 శాతం విద్యార్థులు ఉత్తీర్ణులైనట్లు ప్రిన్సిపాల్ వేణుగోపాల్‌రెడ్డి తెలిపారు. ద్వితీయ సంవత్సరంలో బైపీసీలో కె.రవళి 973, కె.అక్షయ 942, సీఈసీలో హరిబాబు 891, ఎంపీసీలో ప్రభుకిరణ్ 849 మార్కులు సాధించగా, ప్రథమ సంవత్సరంలో ఎంపీసీలో సీహెచ్.భాస్కర్ 432, బైపీసీలో కె.సహస్ర 414, సీఈసీలో చరిత్ 414, జస్విల 414 మార్కులు సాధించారు. అలాగే స్థానిక ప్రభుత్వ సాంఘిక సంక్షేమ గురుకుల కళాశాలలో ప్రథమ సంవత్సరంలో 29 శాతం, ద్వితీయ సంవత్సరంలో 54 శాతం ఉత్తీర్ణత సాధించినట్లు ప్రిన్సిపాల్ కె.కృతమూర్తి తెలిపారు. ప్రథమ సంవత్సరం ఎంపీసీలో ఎ.అభిలాష్ 358, బైపీసీలో కె.మల్లికార్జున్ 342, ద్వితీయ సంవత్సరంలో ఎంపీసీలో ఎం.ప్రమోద్ 940, బైపీసీలో ఎం.అరవింద్ 842 మార్కులతో టాపర్లుగా నిలిచారన్నారు. స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ప్రథమ సంవత్సరంలో 24 శాతం, ద్వితీయ సంవత్సరంలో 39 శాతం విద్యార్థులు ఉత్తీర్ణత సాధించినట్లు ప్రిన్సిపాల్ రాజిరెడ్డి తెలిపారు. ప్రథమ సంవత్సరంలో ఎంపీసీలో ఎం.శ్వేత 451, ద్వితీయ సంవత్సరంలో ఎంపీసీలో బి.రాజు 865, బైపీసీలో 882 మార్కులు సాధించినట్లు తెలిపారు. కస్తూర్బా విద్యాలయంలో ఎంపీహెచ్‌డబ్ల్యుఓలో ప్రథమ సంవత్సరంలో టి.శ్రావణి 461, ద్వితీయలో అక్షయ 956, సీఈసీ ప్రథమలో చందన 417, ద్వితయ సంవత్సరంలో శాలిని 951 మార్కులు సాధించినట్లు ఎస్‌ఓ రజిత తెలిపారు.

**నర్మెట మండలంలో..**



ఎల్ హారిక (బైపీసీ-942)



కె. అస్మిత (ఎంపీసీ-936)



కె. శ్రీలేఖ (బైపీసీ-936)

**నర్మెట:** మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల నుంచి ఇంటర్ ప్రథమలో 61 మందికి 47 మంది ఉత్తీర్ణతతో 77 శాతం, ద్వితీయ సంవత్సరంలో 79 మందికి 68 మంది ఉత్తీర్ణతతో 86 శాతం ఉత్తీర్ణులయ్యారు. కాగా, ఎల్ హారిక బైపీసీ 942 మార్కులు, జె. శ్రీజ ఎంపీసీ 929 మార్కులు, ఎ.రత్నశ్రీ ఎంపీసీ 927 మార్కులు సాధించారని ప్రిన్సిపాల్ గాదె మల్లేష్ తెలిపారు. అలాగే మోడల్ స్కూల్ నుంచి ఇంటర్ ప్రథమలో 89 మందికి గాను 66 మంది ఉత్తీర్ణతతో 74 శాతం, ద్వితీయ సంవత్సరంలో 91 మందికి 74 మంది ఉత్తీర్ణతతో 81 శాతం ఉత్తీర్ణులయ్యారు. కాగా, కె అస్మిత ఎంపీసీ 936 మార్కులు, కె. శ్రీలేఖ బైపీసీ 936 మార్కులు సాధించారని ప్రిన్సిపాల్ పుష్పకుమారి తెలిపారు.

**లింగాలఘణపురం మండలంలో..**



సాత్విక (బైపీసీ 979)

**లింగాలఘణపురం:** మండల కేంద్రంలోని మోడల్ స్కూల్‌లో విద్యార్థులు ఇంటర్మీడియట్‌లో 54 శాతం ఉత్తీర్ణత సాధించారు. బైపీసీ సెంకడ్ ఇయర్‌లో ఎస్.సాత్విక 979, కె.ప్రణీత 917, ఎంపీసీలో సీహెచ్ రేఖ 954, సీఈసీలో మధులిక 953, ఎల్.సృజన 948, వై.కావేరి 926 మార్కులు సాధించారు. ఎంపీసీ ఫస్టియర్‌లో ప్రవళిక 456, బైపీసీలో డి.మౌనిక 405మార్కులు సాధించారు. కాగా, ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను ప్రిన్సిపాల్ సునీతతో పాటు ఉపాధ్యాయ బృందం అభినందించింది.

**జఫర్‌గఢ్ మండలంలో..**



వై.సంధ్యారాణి (బైపీసీ 939)

**జఫర్‌గఢ్:** మండల కేంద్రంలోని కేజీబీవీ విద్యార్థిని వై.సంధ్యారాణి బైపీసీ ద్వితీయ సంవత్సరంలో 939 మార్కులు సాధించింది. మోడల్ కళాశాల బైపీసీ విద్యార్థిని శవనబోయిన శైలజ 929, ఎంపీసీలో కోల మానస 923 మార్కులు, కస్తూర్బా కళాశాల ఫస్ట్ ఇయర్‌కు చెందిన శృతి ఎంపీసీలో 459 మార్కులు, మోడల్ కళాశాలకు చెందిన దేశిని షణ్ముక ప్రియ 456 మార్కులు సాధించి తమ ప్రతిభను చాటారు.

**బచ్చన్నపేట మండలంలో..**



బి.రమ్య (బైపీసీ 951)

**బచ్చన్నపేట:** మండల కేంద్రంలోని మోడల్ స్కూల్‌లో ఇంటర్మీడియట్ విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించారని ప్రిన్సిపాల్ భారతి దేవి తెలిపారు. ద్వితీయ సంవత్సరం సీఈసీలో పావని 913 మార్కులు, బైపీసీలో బి. రమ్య 951మార్కులు సాధించిందన్నారు.

**దేవరుప్పుల మండలంలో..**



జానకిరామ్ (ఎంఎల్‌టీ 963)

**దేవరుప్పుల:** మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇంటర్‌లో ప్రథమ సంవత్సరంలో 37 శాతం, ద్వితీయ సంవత్సరంలో 58 శాతం ఉత్తీర్ణ సాధించారు. ఒకేషనల్ విభాగంలో ఎంఎల్‌టీలో ఎస్.జానకిరామ్ 963, ఎంపీహెచ్‌డబ్లు (ఫీమేల్)లో ఎస్.స్వప్న 926 మార్కులతో టాపర్‌గా నిలిచినట్లు ప్రిన్సిపాల్ జితేందర్‌రెడ్డి తెలిపారు. అలాగే ఎస్‌వీ ఒకేషనల్ జూనియర్ కళాశాలలో ప్రథమ, ద్వీతీయ విభాగంలో 50 శాతం ఉత్తీర్ణత సాధించారు. ఇందులో మొదటి సంవత్సరం వెటర్నటీ అసిస్టెంట్ విభాగంలో ధర్మారపు మమత 457 మార్కులు, కమ్మంపాటి గోపి 438 మార్కులు సాధించినట్లు ప్రిన్సిపాల్ సుభాష్ తెలిపారు.

**పాలకుర్తిలో..**



పి. జ్ఞానేశ్వరి (ఎంపీసీ 982)

**పాలకుర్తి టౌన్:** మండల కేంద్రంలోని తెలంగాణ సాంఘిక సంక్షేమ బాలికల గురుకుల కళాశాల విద్యార్థులు ఇంటర్ వార్షిక పరీక్షలో అత్యుత్తమ ప్రతిభ కనబర్చినట్లు కళాశాల ప్రిన్సిపాల్ సందరాజా స్వరుప తెలిపారు. ఇంటర్ ద్వితీయ సంవత్సరం ఎంపీసీలో గుంటిపెల్లి జ్ఞానేశ్వరి 982, అమరోజు అలేఖ్య 981, జి.కీర్తన 977, ఈ అనిత 970, ఇంటర్ ప్రథమ సంవత్సరం ఎంపీసీలో జి.భార్గవి 442, జి.తేజస్విని 430, బైపీసీలో జి.శ్రీజా 416, యూ.హిమబిందు 414 మార్కులు సాధించినట్లు ప్రిన్సిపాల్ తెలిపారు. మండల కేంద్రంలోని కస్తూర్బగాంధీ గురుకుల విద్యాలయంలో ఇంటర్ మొదటి సంవత్సంలో 80 శాతం, ద్వితీయ సంవత్సరం 100 శాతం ఉత్తీర్ణత సాధించినట్లు పాఠశాల ప్రత్యేక అధికారి బైరపాక నవీన తెలిపారు.



జఫ్రీన్ ఫాతిమా (ఎంపీసీ 445, మైనార్టీ గురుకుల)



కరుణశ్రీ (బైపీసీ 982, ఎంజేపీ గురుకులం)



పంగ కీర్తన (ఎంపీసీ 462 ఎంజేపీ)

## ఏబీవీ విద్యార్థుల ప్రభంజనం



జనగామ రూరల్: ప్రతిభ చాటిన విద్యార్థులను అభినందిస్తున్న కళాశాల డైరెక్టర్ సంజీవరెడ్డి

**జనగామ రూరల్:** ఇంటర్ ఫలితాల్లో జిల్లా కేంద్రంలోని ఏబీవీ ప్రైవేట్ జూనియర్ కళాశాలకు చెందిన విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభ కనబర్చి ప్రభంజనం సృష్టించారు. ఈ సందర్భంగా కళాశాల డైరెక్టర్ సంజీవరెడ్డి ప్రతిభ చాటిన విద్యార్థులను కళాశాల ఆవరణలో మంగళవారం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇంటర్ ఫస్ట్ ఇయర్ ఎంపీసీలో మినుముల సంజీవరెడ్డి 466 మార్కులు, రాధిక, కీర్తిక, పావని, సాయి నిఖిల్, భానుప్రసాద్ 464 మార్కులు సాధించారని చెప్పారు. బైపీసీలో భాను 432, సాయికృష్ణ, శ్వేత, అర్చన 429 మార్కులు, సీఈసీలో టి.చరణ్, 478 మార్కులు సాధించగా అమ్మా 476, ఒకేషనల్ విభాగంలో చంటి, శ్రీనివాస్, 492 మార్కులు సాధించారని పేర్కొన్నారు. ద్వితీయ సంవత్సరం ఎంపీసీ విభాగంలో జోమా అంజుమ్ 991, భవాని 987, వైష్ణవి, అనూష 985, బైపీసీ విభాగంలో సంజనా 989, ఆర్చన 985, రేవతి 982 హ్యూమానిటీస్ విభాగంలో మహేందర్ 977, లేఖన 901 మార్కులు సాధించినట్లు తెలిపారు.

# సిరిపురం సందర్శించిన అధికారులు

సాక్షి ఎఫెక్ట్..

**లింగాలఘణపురం:** సిరిపురం గ్రామంలో ప్రజలు ఎదుర్కొంటున్న తాగునీటి ఎద్దడిపై 'తాగునీటికి కటకట' శీర్షికన సాక్షిలో ప్రచురితమైన కథనానికి మంగళవారం ఎంపీడీఓ జలేందర్‌రెడ్డి, మిషన్ భగీరథ డీఈ వేణుగోపాల్ స్పందించారు. గ్రామాన్ని సందర్శించి బీసీ కాలనీలో నెలకొన్న సమస్యను తెలుసుకోవడమే కాకుండా మిషన్ భగీరథలో ట్యాంక్‌లను రెండు సార్లు నింపుతున్నామని చెప్పారు. అంతేకాకుండా రెండు రోజుల క్రితం బీసీ కాలనీలో బోరును ఫ్లషింగ్ చేయించామని, ఇక నుంచి నీటి సమస్య ఉందని గ్రామస్తులకు తెలిపారు. ఎంపీఓ రఘురామకృష్ణ, ఏఈ ప్రజ్వల్ తదితరులు ఉన్నారు.



సమస్యను తెలుసుకుంటున్న ఎంపీడీఓ జలేందర్‌రెడ్డి, డీఈ వేణుగోపాల్

# అభివృద్ధి పనులకు నిధుల మంజూరు

**పాలకుర్తి:** ప్రజల అభ్యర్థన మేరకు అన్ని గ్రామాల్లో అభివృద్ధి పనులకు నిధులు మంజూరు చేస్తామని ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి అన్నారు. మంగళవారం ఎల్లరాయని తొర్రూరు గ్రామ అభివృద్ధికి మంజూరైన రూ.19 లక్షలతో చేపట్టిన పనులకు ఎమ్మెల్యే శంకుస్థాపన చేశారు. కాంగ్రెస్‌పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ ఝాన్సీరెడ్డి, రాష్ట్ర నాయకుడు మేడారపు సుధాకర్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు రాపాక సత్యనారాయణ, సహకార సొసైటీ చైర్మన్ మైసిరెడ్డి, ఐలమ్మ వ్యవసాయ మార్కెట్ వైస్ చైర్మన్ అనుముల మల్లారెడ్డి, కృష్ణమూర్తి, పులి గణేష్ తదితరులు పాల్గొన్నారు.

# చెరువులకు హద్దులు ఏర్పాటు చేయాలి

**జనగామ:** పట్టణంలోని రంగప్ప చెరువు, గార్ల, బండ, కొత్త, బతుకమ్మకుంట పరిధిలోని శిఖం భూముల పరిరక్షణకు ఎఫ్‌టీఎల్, బఫర్ జోన్ గుర్తించి హద్దులను ఏర్పాటు చేయాలని సీపీఎం జిల్లా కమిటీ సభ్యుడు బూడిది గోపి, పట్టణ కార్యదర్శి జోగు ప్రకాశ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సీపీఎం పట్టణ కమిటీ ఆధ్వర్యంలో మంగళవారం రంగప్ప చెరువును వారు సందర్శించి మాట్లాడారు. సీపీఎం జిల్లా కమిటీ సభ్యుడు అజహరొద్దీన్, పట్టణ కమిటీ సభ్యుడు బొట్ల శ్రావణ్, పాము శ్రీకాంత్, నాయకులు ధరావత్ మహేందర్ నాయక్, వెంకటేష్, మల్లేష్ తదితరులు ఉన్నారు.

### 'మూడు దశాబ్దాల ఉద్యమ కలను సాకారం చేసిన మంద కృష్ణ'

**స్టేషన్‌ఘన్‌పూర్:** ఎస్సీల వర్గీకరణ కోసం మూడు దశాబ్దాల పాటు అలుపెరుగని ఉద్యమాలు చేసి ఉద్యమ నిర్మాతగా ఎస్సీల వర్గీకరణ కలను సాకారం చేసిన మహనీయుడు మంద కృష్ణ మాదిగ అని ఎమ్మార్పీఎస్ పొలిట్‌బ్యూరో సభ్యుడు బొడ్డు దయాకర్ అన్నారు. ఘన్‌పూర్ డివిజన్‌కేంద్రంలో ఎమ్మార్పీఎస్, అనుబంధ సంఘాల విభాగాలతో మంగళవారం సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. మాదిగలు, మాదిగ ఉపకులాల దశాబ్దాల చిరకాల వాంఛ నేరవేర్చిన మహనీయుడు మంద కృష్ణ మాదిగ అన్నారు. ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాగల్ల ఉపేందర్, పైస రాజశేఖర్, గంగారపు శ్రీనివాస్, బొట్ల మహేష్ తదితరులు పాల్గొన్నారు.

### ఆర్థికసాయం



**జఫర్‌గఢ్:** మండల కేంద్రానికి చెందిన రొడ్డ ఆశోక్ ఇటీవల ప్రమాదవశాత్తు తుంటి విరిగి ఆపరేషన్ చేయించుకుని ఇంటి వద్ద ఉంటున్నాడు. కాగా విషయం తెలుసుకున్న ఎస్ఎస్‌సీ బ్యాచ్ స్నేహితులు మంగళవారం రూ.25వేల సాయంతోపాటు రెండు నెలలకు సరిపడా సరుకులు అందజేశారు. కాట సుధాకర్, పట్టపూరి విజయ్‌గౌడ్, బండ్ల కరుణాకర్, మాడరాజు శ్రీనివాస్, పట్టూరి కృష్ణ పాల్గొన్నారు.

# ఏఎంసీ ఐకేపీ సెంటర్‌లో రైతుల ఆందోళన



గేటు మూసి నిరసన తెలుపుతున్న రైతులు



తడిసిన ధాన్యం

**జనగామ:** జనగామ వ్యవసాయ మార్కెట్ పరిధిలోని కాటన్ యార్డులో ఏర్పాటు చేసిన ఐకేపీ సెంటర్‌లో ధాన్యం కొనుగోళ్ల ఆలస్యంపై రైతులు కన్నెర్ర చేశారు. ఐకేపీ సెంటర్ నిర్వాహకుల నిర్లక్ష్యం, అలసత్వంపై ఆగ్రహం వ్యక్తం చేస్తూ గేటు మూసేసి ఆందోళనకు దిగారు. అకాల వర్షాలు, వడగళ్లతో ఆరబోసిన ధాన్యం తడవడం, వరదకు కొట్టుకుపోతూ నష్టపోతున్నా అధికార యంత్రాంగానికి చీమకుట్టినట్టైనా లేదంటూ తీవ్ర మనోవేదనకు గరయ్యారు. రైతుల ఆందోళన విషయం తెలుసుకున్న మార్కెట్ ప్రత్యేక శ్రేణి కార్యదర్శి నరేంద్ర, చైర్మన్ బనుక శివరాజ్ యాదవ్ అక్కడకు చేరుకుని రైతులతో మాట్లాడారు. కాగా రైతులు సరిపడా టార్పాలిన్ కవర్లు ఇవ్వడం లేదు, 17 శాతానికి తక్కువగా తేమ వచ్చినా కొనుగోలు చేయడం లేదు, వారం రోజులుగా ఇదే తంతు అంటూ వారిని నిలదీశారు. కొనుగోళ్లలో వేగం పెంచుతామని ప్రత్యేక శ్రేణి కార్యదర్శి, చైర్మన్ చెప్పడంతో ఆందోళన విరమించారు. కాగా, మంగళవారం సాయంకాలం కురిసిన అకాల వర్షంతో వేలాది బస్తాల ధాన్యం తడిసి తేమ పెరిగిందని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు.

### ఎనిమిది రోజుల క్రితం వచ్చాను..



ఈ నెల 15వ తేదీన 150 బస్తాల ధాన్యం తీసుకుని కాటన్ యార్డు ఐకేపీ సెంటర్‌కు వచ్చాను. ధాన్యం ఆరబోయగా 18వ తేదీన 17 శాతం కంటే తేమ తగ్గింది. సెంటర్ నిర్వాహకులు వచ్చి కొనుగోలు చేస్తామని గింజలను ఒక్క చోటకు చేర్చాలని చెప్పారు. ధాన్యాన్ని కుప్ప చేసిన తర్వాత కొనేందుకు రావడం లేదు. దీంతో రెండు సార్లు కురిసన వర్షంతో మళ్లీ 25 శాతానికి తేమ పెరిగింది. వడగళ్లతో 150 బస్తాల దిగుబడి కోల్పోయి నష్టపోతే, మద్దతు ధర వస్తుందని ఆశపడి ఇక్కడకు వస్తే ఇలా చేస్తున్నారు. కనీసం టార్పాలిన్ కవర్ కూడా ఇవ్వడం లేదు.

\- రమేశ్, రైతు, జనగామ

### మూడు రోజుల క్రితమే తేమ వచ్చింది..



వడగళ్లతో సగం దిగుబడి కోల్పోగా, మిగిలిన 160 బస్తాల ధాన్యం తీసుకుని సెంటర్‌కు వచ్చాను. మూడు రోజుల క్రితమే ధాన్యంలో 17 శాతం తేమ వచ్చింది. ఇప్పటికి మూడు సార్లు వర్షం కురిసింది, మొత్తం తడిసి పోతే మరింత నష్టం వచ్చేలా ఉంది.

\- కూకట్ల ఉపేందర్, రైతు, జనగామ

### బొమ్మకూరు ఎడమ కాల్వకు మోక్షం

**రఘునాథపల్లి:** బొమ్మకూరు రిజర్వాయర్ ఎడమ కాల్వ భూసేకరణ సమస్య తొలగిపోవడంతో మేకలగట్టు, మండలగూడెం రైతులకు గోదావరి జలాలు రానున్నాయి. ఎమ్మెల్యే కడియం శ్రీహరి ఆదేశాల మేరకు అధికారులు మంగళవారం మేకలగట్టు శివారులో పెండింగ్‌లో ఉన్న కాల్వ పనుల భూసేకరణపై రైతులను ఒప్పించి పనులు ప్రారంభించారు. పనులు ప్రారంభించడం పట్ల ఎమ్మెల్యే కడియం శ్రీహరికి రైతులు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మారుజోడు రాంబాబు, భూసేకరణ ప్రత్యేకాధికారి సుహాసిని, జనగామ ఆర్డీఓ గోపిరామ్, తహసీల్దార్ మోహ్సిన్‌ముజ్తబ, కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షుడు లింగాల జగదీష్‌చందర్‌రెడ్డి, ఈఈ మంగీలాల్, డీఈ శవణ్, ఏఈ సుకన్య, జనగామ రూరల్ సీఐ ఎడవెల్లి శ్రీనివాస్‌రెడ్డి, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు కోళ్ల రవిగౌడ్, కొంకీస్ ప్రకాష్‌రెడ్డి, బాల్‌రెడ్డి ఉన్నారు.

### నిందితులను కోర్టుకు తరలింపు

**బచ్చన్నపేట:** మండల కేంద్రంలోని బస్టాండ్‌లో ఆర్టీసీ అధికారులపై దాడి చేసిన నిందితులను అరెస్టు చేసి కోర్టుకు తరలించినట్లు నర్మెట సీఐ అబ్బయ్య తెలిపారు. మంగళవారం మండల కేంద్రంలోని పోలీస్‌స్టేషన్‌లో ఆయన మాట్లాడారు. ఆదివారం రాత్రి బచ్చన్నపేట బస్టాండ్‌లో బస్సు వారి బైక్‌కు తగిలిందని గొల్లూరి ప్రదీప్, పండ్ల బాలకృష్ణ, కర్రె మహేష్, సందుపట్ల మల్లేష్‌లు జనగామ డిపోకు చెందిన ఆర్టీసీ డ్రైవర్లు లింగం, అలీ, కండక్టర్ శ్రీధర్‌లపై దాడి చేశారు. దాడిలో గాయపడిన వారిని చికిత్స నిమిత్తం హైదరాబాద్‌లోని ఓ ఆస్పత్రికి తరలించారు. దాడికి పాల్పడిన నలుగురిని పట్టుకుని కోర్టుకు తరలించినట్లు చెప్పారు. ఎస్సై అబ్దుల్ హమీద్, కానిస్టేబుళ్లు రాకేష్, నర్సిరెడ్డి, తిరుపతి, పంచాయతీ కార్యదర్శి నర్సింహచారి ఉన్నారు.

### చరిత్రాత్మకంగా బీఆర్ఎస్ రజతోత్సవ సభ

**రఘునాథపల్లి:** ఈ నెల 27న నిర్వహించనున్న బీఆర్ఎస్ రజతోత్సవ సభ చరిత్రాత్మకంగా నిలుస్తుందని బీఆర్ఎస్ రాష్ట్ర నాయకురాలు గాడిపెల్లి ప్రేమలతారెడ్డి అన్నారు. మంగళవారం మండల కేంద్రంలో నిర్వహించిన పార్టీ ముఖ్య నాయకుల సమావేశంలో ఆమె మాట్లాడారు. అంతకు ముందు మండలంలోని మల్లంపల్లి, శివాజీనగర్, కంచనపల్లిలో పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి ఆమె రజతోత్సవ సభ వాల్‌పోస్టర్లు ఆవిష్కరించారు. మల్లంపల్లిలో కాంగ్రెస్ యూత్ అధ్యక్షుడు గుర్రం సంపత్ బీఆర్ఎస్‌లో చేరారు.

### ప్రజా పోరాటాలను ఉధృతం చేయాలి

**పాలకుర్తి టౌన్:** భారత విప్లవోద్యమ వీరులు కలలు కన్న నవ భారత సమాజాన్ని నిర్మించేందుకు ప్రజా పోరాటాలను ఉధృతం చేయాలని సీపీఐ(ఎంఎల్) లిబరేషన్ రాష్ట్ర కార్యదర్శి మామిండ్ల రమేష్, జిల్లా కార్యదర్శి గుమ్మడిరాజుల సాంబయ్య అన్నారు. మంగళవారం మండల కేంద్రంలో సీపీఐ(ఎంఎల్) 56వ వ్యవస్థాపక దినోత్సవాన్ని పురస్కరించుకుని పార్టీ పతాకాన్ని పార్టీ నాయకులు జీడి సోమన్న ఆవిష్కరించారు. లెనిన్ 155వ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పార్టీ రాష్ట్ర కార్యదర్శి మామిండ్ల రమేష్‌రాజా పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం ప్రభుత్వ ఆస్పత్రిలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు.

### ఎమ్మెల్యేకు ఆహ్వానం



**రఘునాథపల్లి:** లక్ష్మీతండా గ్రామ పరిధి రామచంద్రగూడెంలో మల్లికార్జునస్వామి దేవాలయ భూమి పూజకు హాజరు కావాలని ఎమ్మెల్యే కడియం శ్రీహరిని రజక సంఘం నాయకులు ఆహ్వానించారు. జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మారుజోడు రాంబాబుతో కలిసి హనుమకొండలోని నివాసంలో ఎమ్మెల్యేకు ఆహ్వాన పత్రిక అందించారు. బుధవారం మధ్యాహ్నం 2 గంటలకు ఎమ్మెల్యే కడియం శ్రీహరి భూమి పూజకు హాజరు కానున్నట్లు రజక సంఘం అధ్యక్షుడు యుగేందర్ తెలిపారు.

## సంక్షిప్త సమాచారం

### కూరగాయలు కొన్న కోడలు.. ముంజలు తిన్న అత్త



**దేవరుప్పుల:** కోలుకొండ శివారు రహదారిలో కూరగాయుల అమ్ముతున్న దృశ్యాన్ని చూసిన ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి ఆపి కొనుగోలు చేసి ఆ మహిళ వ్యాపారంపై ఆరా తీశారు. మంగళవారం పాలకుర్తి నుంచి జనగామ వైపు వెళ్తున్న ఎమ్మెల్యే మార్గమధ్యలో కూరగాయలు అమ్ముతున్న మహిళను చూసి కారును ఆపి, సాధారణ మహిళగా కూరగాయలు కొనుగోలు చేసి ముచ్చటించారు. ఇక దేవరుప్పులలో కాంగ్రెస్ నాయకుడు, జిల్లా డెయిరీ పాలకమండలి చైర్మన్ కాసారపు ధర్మారెడ్డి అనారోగ్యానికి గురికావడంతో పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ ఝాన్సీరెడ్డి పరామర్శించి తిరుగు ప్రయాణంలో మార్గ మధ్యలో ఓ గీతకార్మికుడు కనిపించగానే ముంజలు అడిగి తెప్పించుకుని తిని భలే చల్లదనంగా ఉన్నాయని అన్నారు.

### ఫిర్యాదు

**చిల్పూరు:** ఐదు ఎకరాల భూమికి రిజిస్ట్రేషన్ చేయకుండా ఇబ్బందులకు గురి చేస్తున్న శ్రీపతిపల్లికి చెందిన బీఆర్ఎస్ నాయకుడు కేశిరెడ్డి మనోజ్‌రెడ్డి నుంచి తన భూమి రిజిస్ట్రేషన్ అయినా చేయించాలని, లేకుంటే డబ్బులైనా ఇప్పించి ఆదుకోవాలని తరిగొప్పుల మండల కేంద్రానికి చెందిన గూడెల్లి మధుసూదన్ అధికారులను, పోలీసులను కోరారు. ఈ మేరకు మంగళవారం చిల్పూరు పోలీస్ స్టేషన్‌లో మధుసూదన్ ఫిర్యాదు చేసి మాట్లాడారు.

### ఆత్మరక్షణకు కరాటే దోహదం

**జఫర్‌గఢ్:** బాలికల ఆత్మరక్షణ కోసం కరాటే ఎంతో దోహదం చేస్తుందని ఏఎస్సై వెంకటనారాయణ అన్నారు. మండల కేంద్రంలోని ప్రభుత్వం సాంఘిక సంక్షేమ బాలికల గురుకుల పాఠశాలలో ప్రిన్సిపాల్ వరలక్ష్మి అధ్యక్షతన సెల్ఫ్ డిఫెన్స్ ముగింపు కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిలుగా ఏఎస్సై హాజరై మాట్లాడారు.

### కొనుగోలు కేంద్రాలను వినియోగించుకోవాలి

**జఫర్‌గఢ్:** గ్రామాల్లో ఏర్పాటు చేసిన ధాన్య కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని ఏపీఎం రవీందర్ కోరారు. ఐకేపీ ఆధ్వర్యంలో రఘునాథ్‌పల్లి, సూరారం గ్రామాల్లో ఏర్పాటు చేసిన ధాన్య కొనుగోలు కేంద్రాలను రవీందర్ మంగళవారం ప్రారంభించారు.

### 'అవినీతి అక్రమాలకు నిలయంగా తహసీల్'

**చిల్పూరు:** మండల తహసీల్దార్ కార్యాలయం అవినీతి అక్రమాలకు నిలయంగా మారిందని, లంచం ఇవ్వకుంటే చిన్నపనికూడా కావడం లేదని సీపీఎం మండల కార్యదర్శి సాదం రమేష్ అన్నారు. మండల కేంద్రంలో మంగళవారం ఆవుల ప్రభాకర్ అధ్యక్షతన నిర్వహించిన పార్టీ మండల కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడారు.

### పోషకాహారంతో ఆరోగ్యం

**బచ్చన్నపేట:** పోషకాహారంతో సంపూర్ణ ఆరోగ్యంగా ఉంటారని జిల్లా మహిళా సంక్షేమ అధికారి ఫ్లోరెన్స్ అన్నారు. మంగళవారం లింగంపల్లి క్లస్టర్ పరిధిలోని అంగన్‌వాడీ కేంద్రాల ఆధ్వర్యంలో నాగిరెడ్డిపల్లి గ్రామంలోని రైతు వేదిక భవనంలో పోషణ పక్షం ఉత్సవాలను నిర్వహించారు. ఈ సందర్భంగా సీడీపీఓ రమాదేవితో కలిసి ఆమె మాట్లాడుతూ బిడ్డ జీవితంలో మొదటి 1,000 రోజుల వ్యవధి జీవితకాలం ఆరోగ్యానికి అభివృద్ధికి పునాది అన్నారు. గర్భిణులు, బాలింతలకు చిరు ధాన్యాలను ప్రదర్శించి అవగాహన కల్పించారు. అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా అందించే పౌష్టికాహారాన్ని తినాలన్నారు. అనంతరం చిన్నారులకు అన్నప్రాసన, అక్షరాభ్యాసం చేశారు.ఎంపీడీఓ వెంకటమల్లికార్జున్, ఎంఈఓ ఇర్రి వెంకట్‌రెడ్డి, ఐకేపీ సీసీ నర్సింహులు, సూపర్‌వైజర్లు మనోహర, కవిత, అంగన్‌వాడీ టీచర్లు, రాజశేఖర్ పాల్గొన్నారు.

### నైతిక విలువలు పెంపొందించుకోవాలి

**పాలకుర్తి టౌన్:** విద్యార్థులు కేవలం మార్కుల కోసమే కాకుండా నైతికవిలువలు పెంపొందించుకోవాలని డీఆర్‌డీఓ, మండల ప్రత్యేక అధికారి వసంత అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో పీఎంశ్రీ వార్షికోత్సవం (స్కూల్ వార్షికోత్సవం) ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మట్లాడారు.

### గాలి వాన బీభత్సం



**రఘునాథపల్లి:** ఇబ్రహీంపూర్, మాధారం, లక్ష్మీతండా, ఫతేషాపూర్, మండలగూడెం తదితర గ్రామాల్లో మంగళవారం సాయంత్రం ఈదురు గాలివాన బీభత్సానికి అపార నష్టం వాటిల్లింది. ఖిలాషాపూర్‌లో రైతు వేదిక ఈదురు గాలుల తాకిడికి పైకప్పు రేకులు గాలిలో ఎగిరిపోయాయి. అదే విధంగా ఈదురు గాలుల తాకిడికి మామిడి, వరి పంట నేలవాలి పోవడంతో తీవ్ర నష్టాన్ని కలిగించింది.రహదారులపై చెట్లు విరిగిపడటంతో వాహన దారులు రాకపోకలకు ఇబ్బందులు పడ్డారు. స్తంభాలు విరిగిపోవడంతో విద్యుత్ సరఫరా నిలిచిపోయింది. ఐకేపీ ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం తడిసిపోయింది. ఈదురు గాలుల బీభత్సంతో నష్టపోయిన బాధిత రైతులను ఆదుకోవాలని కోరారు.

### మత్స్యకార్మిక సంఘం మండల కమిటీ ఎన్నిక

**స్టేషన్‌ఘన్‌పూర్:** తెలంగాణ మత్స్యకారులు మత్స్యకార్మిక సంఘం మండల కమిటీని ఘన్‌పూర్ డివిజన్ కేంద్రంలో మంగళవారం ఎన్నుకున్నారు. సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి మునిగెల రమేశ్ ఆధ్వర్యంలో జరిగిన ఎన్నికల్లో మండల నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మండల కమిటీ అధ్యక్షుడిగా గోనెల వెంకన్న(స్టేషన్‌ఘన్‌పూర్), ప్రధాన కార్యదర్శిగా లింగనబోయిన రాజు (ఇప్పగూడెం), ఉపాధ్యక్షులుగా చెన్నూరి వెంకటేశ్వర్లు, కోల పెద్దసోమయ్య, పర్శ బాలకృష్ణ, బాషబోయిన సంపత్, సహాయ కార్యదర్శులుగా ఎలబోయిన ఉప్పలయ్య, మల్లెబోయిన వెంకటయ్య, కట్ట శ్రీకాంత్, కోశాధికారిగా మారబోయిన రమేశ్, మండల మహిళా కన్వీనర్‌గా పిట్టల స్వరూపతో పాటు కమిటీ సభ్యులను ఎన్నుకున్నారు.

### రైలు కిందపడి వ్యక్తి ఆత్మహత్య

**స్టేషన్‌ఘన్‌పూర్:** మండలంలోని శివునిపల్లికి చెందిన గుర్రం అనీల్ (35) రైలు కింద పడి ఆత్మహత్యకు పాల్పడిన సంఘటన మంగళవారం రాత్రి చోటుచేసుకుంది. వివరాలు ఇలా ఉన్నాయి. అనీల్ తాపీ మేస్త్రీ పని చేస్తూ కుటుంబాన్ని పోషిస్తున్నాడు. భార్య భాగ్య, ఒక కుమార్తె, కుమారుడు ఉన్నారు. కాగా, మంగళవారం రాత్రి స్టేషన్‌ఘన్‌పూర్ రైల్వేబ్రిడ్జి కింద ఆత్మహత్యకు పాల్పడ్డాడు. ఆత్మహత్యకు గల వివరాలు తెలియాల్సి ఉంది.